ప్రజలకు అందుబాటులో ఉండాలి

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

త్రిపురారం/నిడమనూరు, నవంబర్ 19: పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. త్రిపురారం, నిడమనూరు పోలీస్ స్టేషన్లను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పనితీరును ఎస్ఐను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లో సీసీటీవీల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు వాటి ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్, డయల్ 100పై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు అరికట్టేందుకు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేపట్టాలని, పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గంజా యి, జూదం, అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐ జనార్దన్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు

● డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

పీఐసీయూని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్

నీలగిరి, నవంబర్ 19 : నల్లగొండ జనరల్ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నారని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎస్ఎన్‌సీయూ, పీఐసీయూ విభాగాలను తనిఖీ చేశారు. అక్కడున్న చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎన్‌సీయూలో పనిభారం అధికంగా ఉన్నప్పటికీ సిబ్బంది ఎంతో ఓర్పుతో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. నీలోఫర్ ఆస్పత్రి మాదిరిగా ఇక్కడ కూడా చిన్నారులకు వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, చిన్న పిల్లల విభాగం హెచ్‌ఓడీ డాక్టర్. పందన, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణచక్రవర్తి ఉన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, నవంబర్19 : విద్యాసంస్థలు, ఇతర పనిప్రదేశాల్లో సీనియర్లు జూనియర్లపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని డీఎస్పీ కొలను శివరాంరెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం నల్లగొండ మెడికల్ కళాశాల హాస్టల్‌లో సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేస్తూ భౌతిక దాడికి పాల్పడినట్లు వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై విచారణ చేపట్టి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు త్వరలో యాంటి ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. కళాశాల, హాస్టల్‌లో ఎవరైనా ఇలాంటి ఘటనకు పాల్పడితే విద్యార్థులు వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ర్యాగింగ్‌ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ శంకర్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు ఎంజీయూ జట్టు ఎంపిక

ఎంజీయూ కబడ్డీ జట్టుతో ప్రొఫెసర్లు, పీడీలు

రామగిరి, నవంబర్ 19: ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనే ఎంజీయూ మహిళా కబడ్డీ జట్టు ఎంపికకు మంగళవారం యూనివర్సిటీలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ హరీశ్‌కుమార్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థినులు ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు తమిళనాడులోని ఆల్‌గప్పా యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఎంజీయూ తరపున పాల్గొనన్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్, వీసీలు వర్సిటీ టీం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్లు వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.మురళి, కోచ్‌లు సుధాకర్, సుధాకర్‌రెడ్డి, పీడీలు పాల్గొన్నారు.

నేడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

మాల్, నవంబర్ 19: కార్తిక మాసం సందర్భంగా బుధవారం మండలంలోని వెంకటేశ్వర నగర్‌లోని గుట్టపైన గల వెంకటేశ్వరాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, సమూహిక వనభోజనాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరె లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

VENKATESHWARA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

(Private Un-aided Non-Minority Institution) (Affiliated to JNTUH, Approved by PCI & Govt. of T.G.)
CHARLAPALLY - NALGONDA, T.G.-508001. Ph: 9398391876, 9247800224
E-Mail: vipsnalgonda@gmail.com, Website: www.vipsnalgonda.com

B.Pharmacy Admission Notification for Category 'B' Seats A.Y.2024-25

Course	Intake	Management Seats
B.Pharmacy	60	18

Applications are invited for admission into B.Pharmacy Course from the Eligible candidates for Category 'B' Seats Application forms can be download from the college website or Directly collect from the College office. Filled in application along with copies of relevant certificates and registration fee of Rs. 500/- should be submitted in the college office in person between 10 AM to 4 PM on all working days on or before 25.11.2024. Tution fee for B.Pharmacy course Rs.53000/- per year. Selection of candidates will be made as per the TGCHE guidelines.

Sd/- PRINCIPAL

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి

★S స్వప్న భర్త : రవికుమార్, R/o. ప్లాట్ నెం18, పద్మానగర్, నల్లగొండ టౌన్ & జిల్లా. నాకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1639/2021 గలది నేను నల్లగొండలోని రామగిరి యందు ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర॥ 78930 14705.

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777190 | కొత్తగూడెం : 9182777630

సాగునీటి ప్రాజెక్టులకు ఇసుక సరఫరా చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నార్కట్‌పల్లి : ఉదయ సముద్రం ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్

నల్లగొండ, నవంబర్ 19 : జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన ఇసుకను సరఫరా అయ్యేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాల్సిన నేపథ్యంలో ఇసుక సరఫరాలో జాప్యం చేయవద్దని సూచించారు. శాలిగౌరారం మండలం వంగమర్తి ఇసుక రీచ్ నుంచి సాగునీటి పాజెక్టులకు ఇసుక ఇచ్చేందుకు, దేవరకొండ మండలం ముదిగొండ ఇసుకు రీచ్ నుంచి డిండి, కిష్టరాయనిపల్లి ఎత్తిపోతల పథకాలకు లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను సరఫరా చేసేందుకు జిల్లా కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మైనింగ్ ఏడీ జాకబ్, డీపీఓ మురళి, ఐబీ ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిసెంబర్10వరకు స్వచ్ఛభారత్

ఈ నెల 14 నుంచి డిసెంబర్ 10 వరకు గ్రామాల్లో స్వచ్ఛ శౌచాలయ్, స్వచ్ఛ సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఎఓ శ్రవణ్‌కుమార్, కృష్ణవేణి పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 19 నుంచి డిసెంబర్-7 వరకు ప్రజాపాలన వియోత్సవాలకు సంబంధించిన ప్రచార రథాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఉదయ సముద్రం ప్రాజెక్టు సందర్శన

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ వెల్లెంలలోని ఉదయ సముద్రం ప్రాజెక్టును మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాజెక్టును ప్రారంభించనున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు వద్ద హెలీప్యాడ్ కోసం స్థలాన్ని, ప్రాజెక్టు పైలాన్‌ను, పంప్‌హౌజ్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఇరిగేషన్ సీఈ అజయ్‌కుమార్, ఈఈ గంధం శ్రీనివాస్‌రెడ్డి, డీఈ విఠల్, శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఏఈ నవీన్‌కుమార్, ఆర్ఐ తరుణ్ ఉన్నారు.

పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

● పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

సర్వారం గ్రామంలో పశువులకు చికిత్సను పరిశీలిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

తిప్పర్తి, నవంబర్19 : పశువులకు వచ్చే వ్యాధులపై పోషకులు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స చేయించాలని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ సూచించారు. పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సర్వారం గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయించాలని, దూడలకు నట్టల నివారణ మందు తాపించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ యశ్వంత్, గోపాల మిత్రలు, పశు మిత్ర, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం

● దివ్యాంగుల అభివృద్ధి, సేవా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కందుల లక్ష్మయ్య

దివ్యాంగుల దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న కందుల లక్ష్మయ్య

నల్లగొండ, నవంబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని దివ్యాంగుల అభివృద్ధి, సేవా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కందుల లక్ష్మయ్య అన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ దివ్యాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పరిశ్రమల శాఖలో ఎస్సీ, ఎస్టీల లాగానే దివ్యాంగులకు కూడా సబ్సిడీ రుణాలు ఇచ్చే వారని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నిలిపివేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, వీహెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. ఇందిర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాస్, నాయకులు కొమ్ము హరి, చైతన్యారెడ్డి, తగుళ్ల వెంకన్న, సైదులు, శంకర్, నగేశ్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు

నార్కట్‌పల్లి, నవంబర్ 19 : మండల కేంద్రంలోని వైఎస్సార్ కాలనీ పేదలకు మంగళవారం సత్యసాయి బాబా సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జెర్రిపోతుల భరత్, ప్రజ్ఞాపురం రామకృష్ణ, జిల్లా చిన్న, ప్రసాద్, మంద శ్రవణ్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అభిషేకాలు

కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మాల ధారులు

త్రిపురారం, నవంబర్ 19: మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం మాల ధారులు, భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం మాల ధారులు కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి నగిరి వెంకన్న, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పోతనబోయిన శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, మట్టయ్య, జంగిలి శ్రీనివాస్, బచ్చలకూరి వెంకన్న, శోభన్‌బాబు పాల్గొన్నారు.

21న ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 19 : ఈ నెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి ముదిరాజ్‌ల ఐక్యతను చాటాలని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్‌చార్జి అవతారపు మురళి కోరారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గురువారం పట్టణంలో నిర్వహించే సమావేశానికి ముదిరాజ్ కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాజ్యాధికారం దిశగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోల సైదులు, బంటు సైదులు, దాసరాజు జయరాజు, తవిటి సైదులు, నక్క సుదర్శన్, బంటు యాదగిరి, దుర్గయ్య, పతాని కృష్ణ, కోల నాగరాజు, బంటు లింగయ్య, శ్రవణ్, శ్రీనివాస్, వెంకట్, గిరి పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు

పెద్దవూర, నవంబర్ 19: మండలంలోని పులిచర్ల గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, నాయకులు చిరంజీవి, రవినాయక్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, నాగిండ్ల కృష్ణారెడ్డి, రాజయ్య, పగిళ్ల శంకర్, మహేందర్, స్థానికులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నీలగిరి, నవంబర్19 : కుటుంబ కలహాలతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నల్లగొండ పట్టణంలోని నీలగిరి కాలనీలో మంగళవారం వెలుగు చూసింది. వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్ మండలానికి చెందిన బైరోజు పూర్ణచంద్రాచారి(40) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ నల్లగొండలోని నీలగిరి కాలనీ రోడ్ నంబర్-1లో ఇంటిని అద్దెకు తీసుకొని నివాసముంటున్నాడు. సోమవారం ఇంట్లో గోడవలు జరుగడంతో మనస్తాపానికి గురై రాత్రి అందరూ నిద్ర పోయిన తర్వాత తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నార్కట్‌పల్లి బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, నవంబర్ 19 : నార్కట్‌పల్లి బస్టాండ్‌లో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఏఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 45 సంవత్సరాల వయసున్న వ్యక్తి బస్టాండ్‌లో భిక్షాటన చేస్తుండేవాడు. మంగళవారం ఒక్కసారిగా కింద పడిపోవడంతో స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఏఎస్ఐ కోరారు.

సినిమాటోగ్రఫీలో షార్ట్ టర్మ్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

నల్లగొండ రూరల్, నవంబర్ 19: సినిమాటోగ్రఫీలో షార్ట్‌టర్మ్ కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ అకాడామి ఆఫ్ కన్స్‌స్ట్రక్షన్, స్పెస్ అకాడమీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ ఇంజినీరింగ్, ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, డిజిటల్ డిజైన్, సోషల్ మీడియా మేనేజ్‌మెంట్, యాంకరింగ్, డబ్బింగ్ మ్యూజిక్‌లో ఎన్ఏసీ క్యాంపస్‌లో మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ 7893332674, 9000149225ను సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సాయం

త్రిపురారం, నవంబర్ 19: మండల కేంద్రానికి చెందిన చల్లబొట్ల వెంకట్రామ్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దాంతో గ్రామానికి చెందిన అనుముల వెంకట్‌రెడ్డి మంగళవారం రూ.10వేల దర్థిక సాయం అందించారు. ఆయన వెంట మారుతి భరత్‌రెడ్డి, అనుముల అనంత్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నరేశ్ ఉన్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మిర్యాలగూడ రూరల్, నవంబర్19 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ పిల్లి లోకేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా నందిగామా మండలం, అలిపిరి గ్రామానికి చెందిన గోగులముడి తంబి(40) కొంత కాలంగా వైటీపీఎస్‌లో వెల్డింగ్ పనులు చేస్తూ మండలంలోని వాడపల్లి శివారు ఇండియా సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్‌లో నివాసముటున్నాడు. సోమవారం వ్యక్తిగత పనిపై బైక్‌పై మిర్యాలగూడకు వెళ్తుండగా గూడూరు గ్రామం వద్ద రోడ్డు వెంట నిలిపి ఉంచిన ట్రాలీ ఆటోను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడిని పోలీసులు చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్‌గా అంజయ్య

అడవిదేవులపల్లి, నవంబర్ 19: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్‌గా అడవిదేవులపల్లికి చెందిన దేవతల సైదయ్యను ఎన్నుకున్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో కోకన్వీనర్లుగా రవ్వ హరినారాయణ, పెరుమాళ్ల అంజయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బైరం నర్సయ్య, తాళ్లపల్లి విజయ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


చెక్కులు అందిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, నవంబర్ 19 :వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన 67 మంది నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.25.40లక్షల విలువైన చెక్కులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చంద్రమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

శాలిగౌరారం, నవంబర్ 19 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగలవారం పరామర్శించారు. మాదారం కలాన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మామిడి సర్వయ్య సోదరి చంద్రమ్మ, బైరవునిబండ గ్రామానికి చెందిన మణికొండ రవి తండ్రి యాదయ్య, మనిమద్దె గ్రామానికి చెందిన మాదు నర్సింహ్మ ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే ఆయా గ్రామాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తేజస్వి, నాయకులు గుజిలాల్ శేఖర్‌బాబు, నోముల విజయ్‌కుమార్, అంబాల కృష్ణమూర్తిగౌడ్, సకినాల నర్సయ్య, అంకర్ల పున్నమినాగులు, మాగి రవి, తీగల వెంకన్న, జలేందర్, తోటకూరి వంశి ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

● ఎమ్మెల్యే బాలూనాయక్

సీఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), నవంబర్ 19 : ఆపద సమయాల్లో సీఎం సహాయనిధి ఆదుకుంటుందని, అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 200 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.28.80లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమునా మాధవరెడ్డి, తాసీల్దార్ సంతోశ్‌కిరణ్, సిరాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పీఏసీఎస